బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER BOSTON

# TAGB meE-పత్రిక, 2016 ఏప్రిల్ సంచిక

## అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

Table Of Contents


అధ్యక్షుని సందేశం

ఉగాది పద్యాలు

సమస్యాపూరణం

మీకుతెలుసా!!

తాయిలం

Jump Roping

సాంస్కృతిక శాఖ పరిచయం

రమణ దుగ్గరాజు

శ్రీకాంత్

అమృత రాజా

దీప్తి గోరా

మీనాక్షి

భరద్వాజ పరకాల

భార్గవ పరకాల

సుధ ఆచంట

లక్ష్మి

రాధిక గుప్త

జగదీశ్

మాధవి నూకల


## సంపాదకీయం

**దుర్ముఖి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!!**

జీవన సారాన్ని తలపించే షడ్రుచుల ఉగాది పచ్చడి - బ్రతుకు బాటకి బాసటగ నిలిచే శ్రీరామ కళ్యాణ వేడుకల వడపప్పు, పానకం ఆరగింపులతో TAGB మరో కొత్త సంవత్సరం లోకి అడుగిడుతుంది అంగరంగవైభవంగా!

మనసు ఉల్లాసంతో నిండి ఎక్కడో ఎప్పుడో విన్న ఉగాది పద్యాన్ని గుర్తుకుతెచ్చింది:

ఉగాది పండుగ వచ్చింది - ఊరికి అందం తెచ్చింది
దేవుడి గుడిలో బాజాలు- బాజాలయ్యాక భక్ష్యాలు
ఊరేగింపుల సంతోషం- ఉత్సవాన ఉల్లాసం
పంచాగాల పరవాన్నం- మంచి చెడ్డల విడ్డూరం!

మన సంస్కృతిని, సాహిత్యాన్ని, అనుభూతిని, అనుభవాల్ని మనవారితో పంచుకొనే ప్రయత్నమే TAGB e-పత్రికది.
కన్న తల్లి కమ్మని గోరు ముద్ద- వెచ్చని ఒడి వాత్సల్యభరితమైన స్పర్శ ఏ విధంగా మన మనసు పొరల్లో మధుర స్మృతుల అలలై ఎగసి పడుతూ వుంటాయో మన మాతృ భూమి గుర్తులూ అంతే.
మనకు తెలిసిన మన భారతాన్ని, మన తెలుగుని మన పిల్లల ముందు సాక్షాత్కరించే చిరు ప్రయత్నమే ఇది.
ఈ సంచికలో అధ్యక్షుని సందేశం, ఉగాది పద్యాలు, తెలుగు వారికే

జగన్ మేన్నేని

ప్రశాంత్ దరిశ

కార్తికేయన్

మీ స్పందన

**దీప్తి గోరా**,

Editor-in-charge.

------------------------------------

[Join our mailing list]

సొంతమైన అవధాన విద్యలో సమస్యాపూరణం ముచ్చట్లు, మిమ్మల్ని ఛాలెంజ్ చేస్తున్న "మీకు తెలుసా", మీకు గిలిగింతలు పెట్టే ప్రయత్నంలో సాహితీ "తాయిలం", "మన పిల్లలు" శీర్షికతో పాటు మన TAGB కి వెన్నెముకలా నిలిచే మన వివిధ శాఖలు వాటిలో బాధ్యతలు నిర్వహించే కార్యకర్తలను ప్రతి శీర్షికలో మీకు పరిచయం చేస్తున్నాం. ఇదండి- ఈ రకంగా ముస్తాబై మీముందుకి వస్తుంది మా మానస పుత్రిక మీ మా ఇ-పత్రిక

పిల్లా పెద్దా అందరి రచనలకు ఇదే మా ఆహ్వానం!! మన తలపుల వేదిక e-పత్రిక!!

**దీప్తి గోరా**

**ఎడిటర్ ఇన్-ఛార్జ్**

## అధ్యక్షుని సందేశం

**అందరికీ ఉగాది శుభాకాంక్షలు!**



చూసే కన్నుకు ప్రకృతిని మించిన అందమే లేదు, తరచే మనసుకు జీవితాన్ని మించిన గురువే లేదు. ఎన్నెన్ని మార్లు వెలుగు నీడల సమ్మేళనమే జీవితం అని ప్రకృతి చెప్పినా, ఎంతెంతగా కష్ట సుఖాల కలవోతే జీవనం అని జీవితం చెప్పినా, కష్టమొచ్చినప్పుడు దానిని తిట్టుకోవటం, ప్రకృతి వరాలనే శాపాలుగా నిందించటం మానం కదా. ఈ మంచు తుఫానుల సడి లేకపోతే చిగురు మొక్కకు వేసవిలో దాహార్తిని తీర్చే నేలతల్లికి  కష్టం కదూ. మండు వేసవి తపనల తాకిడి లేక పోతే జగమంతా వ్యాధి పీడితమై పోదూ. చీకటే లేని రోజును తలిస్తే నిదుర రాని గుబులు, గుండెను వూపెయ్యదూ.

కష్టమే లేక పోతే సుఖానికి విలువే లేదు. జీవితాన్నైనా ప్రకృతినైనా సమతుల్యం చేసే సమ్మేళనమే ఆరారు కాలాలు.  వెలుగు నీడల జీవనాలు అని మనకు ఆవిష్కరించే ఉగాది మళ్ళీ రానే వచ్చింది. జీవన ధర్మాలను ఆకళింపు చేసుకునే విజ్ఞత మనకు అందిచే దిశగా కాలం తన ధర్మాన్ని నిర్వర్తిస్తూనే ఉంటుంది. మనమే ఒక్కోసారి, కాదు పలు మార్లు దానిని విస్మరించి జగమంతా మానవాళి అవసరానికే ఉందన్న స్వార్థంతో ఆ సమతుల్యతను ఎటో ఒక పక్కకు నెట్టేస్తూ ఆ పైన ప్రకృతి వైపరీత్యాలను నిందిస్తాము.

ఈ కొత్త సవత్సరంలో కాలం ఇచ్చిన అనుభవాలను పాఠాలుగా మలచుకుని షడ్రుచుల ఉగాది పచ్చడిని నవరసాల జీవితానికి కానుక చేసుకుని ముందుకు సాగమని దుర్ముఖి నామ సవత్సరం తన విజ్ఞప్తి తో

వచ్చేసింది.

ఈ సంబరాలను ఎప్పటి లానే, కాదు కాదు మరింత ఉత్సాహంతో మన కురు సార్వభౌముల సాన్నిధ్యంలో గడుపుకోవటానికి మన TAGB అందరికీ ఆహ్వానం పంపించింది. మరి మన ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన కురుసార్వభౌముడు మన సభ్యుల ఆదరాభిమానాల్ని చూరగొన్నాడా లేక కలహాన్ని మూటగట్టుకొన్నాడా తెలుసుకోవాలనుకొంటే తప్పకరండి మన ఉగాది సంబరాలకి.

ఎంతో అనుభవం కల సభ్యులు, కొత్తదనాన్ని ఉత్సాహాన్ని నింపుకున్న కొత్త సభ్యులు అంతా కలసి సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని మీ ముందుకు తెస్తున్నాం!

లెక్కల పోటీ, ఫోటో కాంటెస్ట్, కుకీ డెకరేషన్ అన్ని పోటీలతో అంగరంగ వైభవంగా మీ ముందుకి వస్తుంది TAGB. దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతున్న మన TAGB లో కనీవినీ ఎరుగని రీతిలో ఉగాది వేడుకలకి ముందుగానే ఇన్ని సభ్యత్వాలు నమోదు కావడం ఎంతో ప్రోత్సాహకరం. మీ అందరు మా కార్యవర్గంపై వుంచిన నమ్మకాన్ని వమ్ముచేయమని, మా శక్తి వంచన లేకుండా వినోద-విజ్ఞాన భరితమైన కార్యక్రమాలని అందజేస్తామని తెలియజేస్తున్నాము.

ఏప్రిల్ 24 జరగబోయే బాడ్మింటన్ లో కూడా అంతా పాల్గొనండి! TAGB ద్వైమాసిక ఇ-పత్రిక లో కూడా మీరు భాగస్తులు కావాలి. TAGB కి వెన్నెముకలా నిలిచే ఎంతో మంది సభ్యులను ఈ సంవత్సరం మీకు ఈ-పత్రిక ద్వారా పరిచయం చేస్తున్నాం. ఇంకా ఎన్నో కార్యక్రమాలు కలసి జరుపుకోవడానికి మీ సహాయ సహకారాలు మాకు ఎంతో అవసరం. మీ నిరంతర అభిమానం సహకారం అందిస్తారని ఆశిస్తూ అందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు.

ఇట్లు

**చంద్ర తాళ్లూరి**

**ప్రెసిడెంట్ (2016-17)**

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం (TAGB)**

## ఉగాది పద్యాలు

**చోడవరపు ప్రభాకర్**

చెలియా, చూచితె, చూతము,
నలు దెసలను, నావహించు నవ భాసురతన్,
తెలిపెన్ శుకపిక జాలము,
తొలి సంజెల నాగమించు దుర్ముఖ యుగమున్.

చెక్కర వింటివాని కడు చక్కని బాణపు ధాటి కోడి, న
ల్దిక్కులలో వసంతుడిల దెచ్చిన శోభను నాశ్వసించి, కెం
పెక్కిన చూత పల్లవము పేరిడి కూసెను కోయిలమ్మ, రూ
పెక్కగ చాటె దుర్ముఖుని భీషణ రాకను హర్ష మొప్పగన్

అదిరె ఉగాది పచ్చడి రుచి, ఆంతర సంబర మొప్పటిల్ల, మా
కొదవిన గీత నాట్యముల కూరెను పచ్చని పందిరిళ్ళ, రా
గదయితమై నికన్ అమెరికా జన సంద్రము పొంగి పొర్లగా,
చదురయి వచ్చె దుర్ముఖుడు చక్కని చిక్కని తెల్గు ధారలన్.

తీపి వగరు చేదు తెలిసిన రుచులతో,
తెలుగు పండుగొచ్చి తెచ్చిన సందడి
దుర్ముఖాన మనకు దొరుకుత లాభమ్ము,
చిన్నదానిఆశచిగురులెత్త

## సమస్యాపూరణం

**రమణ దుగ్గరాజు**

తెలుగు కవిత్వంలో ఆశు, మధుర, చిత్ర మరియు విస్తర అనే నాలుగు సంప్రదాయాలున్నాయి. సమస్యాపూరణం ఆశు సంప్రదాయానికి చెందినది. తెలుగులో నన్నయ్య కాలం నుండి సమస్యాపూరణం ఉన్నట్లు తెలుస్తోంది. పన్నెండవ శతాబ్దానికి చెందిన వేములవాడ భీమకవి నుండి, ఆ తర్వాత వచ్చిన శ్రీనాథుడు, తెనాలి రామకృష్ణ కవి ఇంకా ఇటీవల కాలానికి చెందిన తిరుపతి వేంకట కవుల వరకు సమస్యా పూరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించినవారే. వేటూరి ప్రభాకర శాస్త్రి గారి చాటుపద్యమంజరిలో ఉన్న చాటువులలో చాలా వరకు సమస్యాపూరణంకు చెందినవే.

నేడు తెలుగు వారికే సొంతమైన అవధాన విద్యలో సమస్యాపూరణం ఒక ముఖ్యమైన అంశంగా ఉంటుంది. సమస్యాపూరణం రాజ సభలలో, పండిత సభలలో కవి ప్రతిభా వ్యుత్పత్తులను పరీక్షించటానికి సాధనంగా పనికొచ్చింది. శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో అష్ట దిగ్గజాలలో ఒకడైన తెనాలి రామకృష్ణ కవి పేరు మీదుగా కొన్ని చాటువులు ప్రాచుర్యంలో ఉన్నాయి. తెనాలి కవి వికటకవి కనుక, కొంత హాస్యస్ఫూరకంగా యీ పూరణలు కనిపిస్తాయి. ఉదా: ఒకనాడు రాయల సభలో ఎవరో "కుంజర యూథంబు దోమ కుత్తుక జొచ్చెన్" అని ఒక సమస్య ఇచ్చి పూరించండన్నారు. అంటే ఏనుగు దోమ గొంతుక లోకి దూరిందని అర్థం. ఇటువంటి సమస్యను పెద్దనాది మహా కవులున్నసభలో ఇచ్చారన్న కోపంతో తెనాలి కవి " గంజాయి త్రావి తురకల సంజాతుల కల్లు త్రావి చవి గొన్నావా లంజల కొడకా ఎక్కడ కుంజర యూథంబు దోమ కుత్తుక జొచ్చెన్" అని ఆక్షేపించాడు.

అందులో అశ్లీల పద జాలానికి రాయలవారు కోపించి "ఇదే సమస్యను నేను ఇస్తే ఏం చెపుతారు." అని అడగగా

తెనాలి కవి ఈ క్రింది విధంగా పూరించాడు.

రంజన చెడి పాండవులరి

భంజనులై విరటు గొల్వ పాల్పడిరకటా

సంజయ ఏమని చెప్పుదు

కుంజరయూథంబు దోమ కుత్తుక జొచ్చెన్

సమస్యాపూరణం చెయ్యాలంటే సమయస్ఫూర్తి, ప్రతిభ ఇంకా పాండిత్యం కావాలి. ఇటీవలి కాలంలో "కరపద సేవనన్ సుతుడుగల్గె నొకానొక సుందరాంగికిన్" అన్న సమస్యను ఇస్తే అవధాని సమస్యను పూరించటానికి "చంద్ర శేఖర పద సేవనన్ సుతుడుగల్గె నొకానొక సుందరాంగికిన్" అని మార్చుకున్నాడు.

## మీకు తెలుసా!!

మీ సమాధానాలు మీ ఫోటో తో జత చేసి కింది విద్యుల్లేఖ చిరునామాకు మే 30 వ తేదీ కల్లా పంపండి.
విజేతలకు బహుమతి మరియు ప్రశంసక పత్రం అందజేయబడతాయి.

epatrika@tagb.org

1) భారతీయ క్రికెట్ జట్టులో,మొట్టమొదటిసారి వరుసగా మూడు వికెట్లను తీసిన బౌలర్ ఎవరు? అది ఏ సంవత్సరంలో?
2) శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారి ప్రధమ రచన ఎప్పుడు ప్రచురింపబడినది?
3) అమెరికన్ ఫుట్బాల్ క్రీడలో, మొదటి సూపర్ బౌల్ కి ఎంవీపీ ఎవరు?
4) శనిగ్రహం చుట్టూ తిరిగే ఒక చందమామ పేరు విలియం షేక్ స్పియర్ రచించిన నాటకంలో ఒక పాత్ర పేరు కూడా, పేరు చెప్పగలరా ?
5) శాస్త్రీయ కర్నాటక సంగీతంలో ముగ్గురు స్వరకర్తలని ట్రినిటీ అని కూడా అంటారు. వాళ్లు ఎవరు?
6) చిరు ధాన్యాల తో స్పూన్ లు ఫోర్క్ లు తయారు చేసిన భారతీయ పరిశోధకుడు ఎవరు?

## తాయిలం

**సేకరణ దీప్తి గోరా**

**కరుణశ్రీ గారి వ్యంగ్యాస్త్రం :**

**చదువు రాని వేళ 'చంకరు'డన్నాడు**

**చదువు కొనెడివేళ 'సంకరు'డనె**

**చదువు ముదిరిపోయి 'షంకరుం'డనెనయా**

**స్నిగ్ధ మధురహాసా! శ్రీనివాస!**

డాక్టర్ ద్వా.నా.శాస్త్రి గారి సాహిత్య కబుర్లు నుండి మరో తాయిలం మీకోసం :

కట్టమంచి రామలింగారెడ్డిగారు చతురోక్తులలో ఆరితేరినవారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సులేర్ వుండగా పి.కమలమ్మ అనే సెనెట్ సభ్యురాలికి వివాహమైంది.
జాతీయవాది, దేశభక్తుడు అయిన డాక్టర్. భోగరాజు పట్టాభి సీతారామయ్య గారిని ఒక సారి బందరులో ఘనంగా సన్మానించారట. ఆ సభకు వక్తగా విచ్చేసినవారిలో శ్రీ పి.పి.భట్ గారు ఒకరు. ఆయన పట్టాభి గారిని గురించి చెపుతూ - భోగాన్ని అనుభవించడంలో ఆయన భోగరాజు, ధర్మగుణంలో ఆయన ధర్మరాజు, దానం చేయడంలో దానరాజు, త్యాగశీలతలో త్యాగరాజు అని ఇలా పొగడడం మొదలెట్టారట. పొగడ్తలంటే అసలే గిట్టని పట్టాభి గారు ఆయన ప్రసంగం అయ్యాక " నా గురించి భట్ గారు చెప్పింది ఎంతవరకు నిజమో నాకు తెలియదు కానీ భట్ మాత్రం నిజంగా భట్రాజే "అన్నారట.

## JUMP ROPING : A NEW POINT OF VIEW

**Hiral Palakurty**

Swish! Click! Swish! Click! Swish! Don't you love that sound? It's a jump rope hitting the floor. Trying jump will give stamina, it's perfect for fun.



One reason to try jump roping is to build up stamina. If you try jump rope and never stop, pushing yourself will be a breeze. As you progress, you'll fly! A challenge or goal is a great way to work on your stamina. Also, keeping a schedule can help. My jump rope team named our challenge to get us excited. Once you complete your challenge you'll feel good. But the firework of jump rope is to keep pushing yourself. That's one reason I enjoy jump rope.
Another reason to try jump rope is to get a great workout .When you're jumping around, you get sweaty. You also get tired. That's why you should always keep a water bottle handy. Did you know boxers jump rope? They do. Boxers jump rope to keep in shape. If you need to work out try jump roping.
The best reason to jump rope is, it's really enjoyable. When you jump rope, you free yourself. It's fun to make up a routine by yourself or with your friends. Jumping to music is fun because you can keep up with the music or play freeze jump. Jump rope's middle name is fun!
There are so many activities you could try, but I hope you will try jump roping! There are not many activities where you can earn stamina, get in shape and just have fun. I could go on and on with reasons you should try jump roping, but I have to go jump rope.

## సాంస్కృతిక శాఖ పరిచయం

గత మూడు దశాబ్దాలుగా మన TAGB సంస్థ ఎన్నో మంచి సాంస్కృతిక కార్యక్రమాలను అందించిన విషయం అందరికి తెలిసినదే. వాటిలో తెలుగు కళా వైభవం, భర్తల భాగోతం, శ్రీ కృష్ణ రాయబారం ఇంకా అన్నమయ్య జీవిత చరిత్ర వంటి కార్యక్రమాలను మచ్చుక గా చెప్పుకోవచ్చు. ఈ సంవత్సరం కూడా TAGB సాంస్కృతిక బృందం అందరినీ అలరించే మరిన్ని మంచి కార్యక్రమాలను అందించే ప్రయత్నం చేస్తుంది. రాశి కన్నా వాసికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుంది. మంచి సంగీత నృత్య కార్యక్రమాలతో పాటు తెలుగు సాహిత్యానికి సంబంధించిన కార్యక్రమాలను పెంచే ప్రయత్నం చేస్తాము. మీ అమూల్యమైన అభిప్రాయాలను తెలియ చేయండి. భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాల రూపకల్పనకు మీ అభిప్రాయాలే పునాది.

**రమణ దుగ్గరాజు**

కల్చరల్ సెక్రటరీ (2016-17)

బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం (TAGB)

## రమణ దుగ్గరాజు



**ఊరు:** నాషువా, న్యూ హాంప్షైర్

**అభిరుచులు:** మంచి సంగీతం వినడటం, మొక్కలు పెంచటం, మిత్రులతో సాహస యాత్రలు, సాహిత్యం మీద ఆసక్తి.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**

1998 నుండి TAGB సంస్థ కార్యక్రమాలకు వచ్చే వాడిని. మొదట్లో మా అమ్మాయికి తెలుగు భాష, సంస్కృతి, అర్ధం అవుతాయని కార్యక్రమాలకు కుటుంబమంతా వచ్చే వాళ్ళం. అలా మొదలైంది TAGB తో నా అనుబంధం. ఎన్నో మంచి కార్యాక్రమాలను చూశాను. ఎంతో మంది పరిచయమై మంచి స్నేహితులయ్యారు. TAGB రజతోత్సవ వేడుకలలో సాంస్కృతిక కమిటీ సభ్యుడుగా నేపధ్య సహాయం చేశాను. ఆ తర్వాత అక్కినేనికి నివాళి, తెలుగు కళా వైభవం, శ్రీ కృష్ణ రాయబారం, అన్నమయ్య జీవిత చరిత్ర లాంటి మంచి కార్య క్రమాలలో పాల్గొనే అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం TAGB కార్యవర్గ సభ్యుడిగా పని చేయటం ఆనందంగా ఉంది.

## శ్రీకాంత్ గోమట్టం



**ఊరు:** సౌత్ గ్రప్టన్

**అభిరుచులు:** వీణ వాద్యం, పిల్లలకి సంగీతం నేర్పడం, క్రికెట్, ఇతరులకు సహాయ చేయడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**

2015 లో శంకర్ మగపు గారు TAGB కల్చరల్ కమిటీ లో సహాయం చెయ్యడానికి అవకాశం ఇచ్చారు. TAGB లో నాకు అత్యధికంగా నచ్చిన విషయం కుటుంబ భావం. ప్రతీ పండుగ మన ఇంట్లో జరుపుకున్నట్లుగా ఉంటుంది

ధన్యవాదములు

**శ్రీకాంత్**

## అమృత రాజా



**ఊరు:** బర్లింగటన్ , మసాచుసేట్స్

**అభిరుచులు:** సంగీతం, మంచి పుస్తకాలు చదవటం, సాయి భజనలు, సన్నిహితులతో సత్సంగాలు. మారథాన్ నడక అభ్యాసం, పలు సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవటం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం** :


జీవితంలో సగ భాగం మాతృ దేశానికి, తెలుగు గడ్డకు దూరంగా ఉన్న మాకు తెలుగు సంఘం తో అనుబంధం

ఎంతో ఆత్మీయమైనది.  మన సంస్కృతికి అద్దం పడుతూ తెలుగు వారంతా సమిష్టి కుటుంబం వలె జరుపుకొనే పండుగలు, కార్యక్రమాలు మా చిన్నారుల జీవితాలలో ముఖ్య పాత్ర  పోషించాయి. వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు ఎంతగానో తోడ్పడింది. TAGB మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ అందరికి మార్గదర్శకం కావాలని ఆశిస్తూ,

ధన్యవాదాలతో,

**అమృత**

## దీప్తి గోరా



**ఊరు:** వాల్ పోల్, MA

**అభిరుచులు:** మంచి సాహిత్యం చదవడం, ఆస్వాదించడం- నలుగిరితో పంచుకోవడం. రంగస్థల కార్యక్రమాలు ప్రోత్సహించడం- పాలుపంచుకోవడం. రాయడం. క్రికెట్ మరియు ఇతర క్రీడలు చూడడం సమీక్షలు చేయడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం :**

ఈ అనుబంధం సుధీర్ఘమైనది. 2002 నుండి సంస్థతో అనుబంధం వుంది. వున్నవూరికి సొంత మనుషులకి దూరంగా వున్న వారిని మనతనంతో సొంతమనుషుల్ని చేసుకొన్నది మన TAGB. ఇక్కడ కూడా తెలుగు భాష మాధుర్యం- తెలుగు దనమనే పరిమళం నిత్యం భాసిల్లేలా చేయడానికి మనందరిని ఒక తాటి మీదికి తెచ్చింది.

## మీనాక్షి



**ఊరు:** నాషువా, న్యూ హాంప్షైర్

**అభిరుచులు:** వంటలు చేయటం, బొమ్మల కొలువు పెట్టటం, షాపింగ్

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు  సంఘం తో నా అనుబంధం :** పిల్లలకు మన సంస్కృతి, భాష, పండగలు తెలుస్తాయని, వాళ్ళను ప్రోత్సహించటానికి TAGB కార్యక్రమాలకు 1998 నుండి తప్పని సరిగా వచ్చే వాళ్ళం. పిల్లలు కూడా కార్యక్రమాలలో పాల్గొనడటానికి ఉత్సాహం చూపించే వారు. మా అమ్మాయి కాలేజీకు వెళ్ళటంతో గత రెండు సంవత్సరాలుగా నేనే TAGB కార్యక్రమాలలో పాల్గొంటున్నాను. TAGB సంస్థ ద్వారా చాలా మంది స్నేహితులయ్యారు. మన TAGB భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలను అందిస్తుందని ఆశిస్తున్నాను.

## భరద్వాజ పరకాల



**ఊరు:** లోవేల్, మసాచుసెట్స్

**అభిరుచులు**: పాటలు పాడటం, డాన్సు, వీడియో గేమ్స్

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:** నాకు తొమ్మిది సంవత్సరాల వయసులోనే మొట్టమొదటి సారిగా TAGB రంగస్థలంమీద డాన్సు చేసాను. బోస్టన్ తెలుగువారికి నా డాన్సు మరియు పాటలతో చాలా చేరువయ్యాను. పరకాల బ్రదర్స్ గా నేను నా తమ్ముడు మా డాన్సు ద్వారా ఇక్కడి తెలుగువారికి చాలా సుపరిచితులం. గత నాలుగు సంవత్సరాలుగా TAGBలో వాలంటీర్ గా వివిధ విభాగాలలో (బ్యాక్ స్టేజి, డెకరేషన్) సహాయ పడుతున్నాను. నా సేవలతో నా జనరేషన్ పిల్లలకు మరియు వచ్చే

జనరేషన పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియజెయాలని నా ఆకాంక్ష.

## భార్గవ పరకాల



**ఊరు:** లోవేల్, మసాచుసెట్స్

**అభిరుచులు:** డాన్సు, స్పోర్ట్స్, వీడియో గేమ్స్

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:** నాకు తొమ్మిది సంవత్సరాల వయసులోనే మొట్టమొదటి సారిగా నా అన్నయ్య తో కలిసి TAGB రంగస్థలంమీద డాన్సు చేసాను. బోస్టన్ తెలుగువారికి మా అన్న దమ్ముల డాన్సు తో చాలా చేరువయ్యాను. గత నాలుగు సంవత్సరాలుగా TAGBలో వాలంటీర్ గా వివిధ విభాగాలలో (బ్యాక్ స్టేజి, డెకరేషన్) సహాయ పడుతున్నాను. నేను చిన్న పిల్లలకి డాన్సు నేర్పుతూ వారిని ప్రోత్సాహిస్తున్నాను. నా సేవలతో నా జనరేషన్ పిల్లలకు మరియు వచ్చే జనరేషన్ పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలని నా ఆకాంక్ష.

## సుధ ఆచంట



**ఊరు**: వెస్ట్ బరో , మసాచ్యుసెట్స్ .

**అభిరుచులు**: సంగీతం ఆస్వాదించడం , పాటలు పాడడం ,కథలు,నవలలు,నృత్యము యందు ఆసక్తి , సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం , పిల్లలను, ఇతరులను సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**

**బో. ప. తె. సం.** వేదిక చాలామంది తెలుగు వారిని కలపడంలో కీలక పాత్ర పోషించటమే గాక, చాలామంది లోని ఆత్మన్యూనతా భావాన్ని తొలగించి వారి అభిరుచులను ప్రదర్శించడానికి ఎంతో సాయపడిందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఇది నేను గత 5 సంవత్సరాలుగా గమనిస్తున్న విషయం.

ధన్యవాదాలు ,

**సుధ**

## లక్ష్మి కొమ్మూరి



**ఊరు:**హడ్సన్, న్యూ హాంప్షైర్

**అభిరుచులు**: మంచి సాహిత్యం చదవడం, ఇతరులకు చేతనైన సహాయం చేయడం, అందరితో కలివిడిగా వుండడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**
ఈ అనుభందం ఎంతో మధురమైనది, గత ఐదు యేళ్ళ నాటి నుండి కొనసాగుతుంది. చాల మంది స్నేహితులని పరిచయం చేసింది. మన భాష మాధుర్యాన్ని రాబోయే తరాలకి అందించాలంటే అది ఒక్క TAGB వల్లే జరుగుతుంది అని నా నమ్మకం.

## రాధిక గుప్త

**ఊరు:** హోప్కిన్టన్, మసాచుసెట్స్

**అభిరుచులు:** కూచిపూడి నాట్యం చెయ్యడం, కొత్త ప్రదేశాలు చూడడం మరియు స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొనడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**



బోస్టన్ లో మేము చాలా సంవత్సరాల నుండి నివసిస్తున్నాము. ఈ సంవత్సరం TAGB వాళ్ళు నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నాము. ఈ కార్యక్రమం చూసిన తరువాత TAGB సంస్థ మన సంస్కృతి, సాంప్రదాయం యొక్క ప్రాముఖ్యత చాటి చెప్పే అందమైన వేదిక అని అర్థం అయ్యింది. నేను అప్పుడే నిర్ణయించుకున్నాను, ఈ కళా వేదిక లో నేను ఒక భాగం కావాలి అని. ఆ అవకాశం నాకు ఇంత తొందరగా వచ్చినందుకు చాల ఆనందిస్తున్నాను.

## జగదీశ్ చిన్నం



**ఊరు:** లెక్సింగ్టన్, మసాచుసెట్స్

**అభిరుచులు:** బాస్కెట్ బాల్, బైకింగ్, స్కేటింగ్, పర్యటన, కొత్త ప్రదేశాలు చూడడం

మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొనడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం తో నా అనుబంధం:**

ఈ సంవత్సరమే బో.ప.తె.సం తో పరిచయం. మన సంస్థ ద్వారా చాలామంది తెలుగు వారిని కలవటం సంతోషంగా ఉంది. మా పిల్లలను మన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా చెయ్యాల్లన్న ఆశ, ఆలోచన రెండూ ఉన్నాయి.

## మాధవి నూకల



**ఊరు:** టింగ్స్ బరో , మసాచుసెట్స్

**అభిరుచులు:** కొత్త ప్రదేశాలు చూడడం మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో

పాల్గొనడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘంతో నా అనుబంధం:**

బోస్టన్ లో మేము చాలా సంవత్సరాల నుండి నివసిస్తున్నాము. గతంలో మన సంస్థ బొ. ప .తె .సం నిర్వహించే కార్యక్రమాల గురించి ఎన్నో మంచి విషయాలు విన్నాను. మా అమ్మాయి సంక్రాంతి సంబరాలలో పాల్గొని భరతనాట్యం చేసింది. అప్పుడు మన బొ.ప.తె.సం. కార్యక్రమాలను నిర్వహించిన విధానము, ఇంకా స్టేజి అలంకరణ నాకు చాలా నచ్చాయి. అందువల్ల ఈ సంవత్సరం మన సాంస్కృతిక బృందంలో చేరాను. మున్ముందు బొ.ప.తె.సం కార్యక్రమాల నిర్వహణలో సభ్యురాలిగా నా వంతు బాధ్యత నిర్వహించాలని అనుకుంటున్నాను.

## జగన్ మేన్నేని



**ఊరు:** నార్వుడ్, మసాచుసెట్స్

**అభిరుచులు:** సాహిత్యం, కొత్త ప్రదేశాలు చూడడం మరియు స్వచ్ఛంద

సేవా కార్యక్రమాలలో పాల్గొనడం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘంతో నా అనుబంధం:**

బోస్టన్ లో మేము పది సంవత్సరాల నుండి ఉంటున్నాము. గతం లో ఒకసారి TAGB కార్యక్రమం చూశాను. మన బొ. ప .తె .సం కార్యక్రమాలను చూడటం వలన మా పిల్లలకు తెలుగు భాష, సంస్కృతి పట్ల కొంత అవగాహన పెరుగుతుందని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరం మన బొ. ప .తె .సం సాంస్కృతిక బృందంలో సభ్యుడిగా చేరాను.

## ప్రశాంత్ దరిశి




**ఊరు:** నాషువా, న్యూ హాంప్షైర్

**అభిరుచులు:** క్రికెట్, ఫుట్ బాల్, మంచి పుస్తకాలు చదవటం, క్వాంటమ్ మెకానిక్స్, ప్రపంచ పర్యటన, వ్యాయామం, వంట చేయటం ఇంకా ఆరోగ్యకరమైన ఆహారం తినటం.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘంతో నా అనుబంధం:**

గత సంవత్సరం లో బొ. ప .తె .సం కార్యక్రమాలను చూసి ఆనందించాను. మన సంస్థ నిర్వహించే కార్యాక్రమాలను చూడటం వలన మా పిల్లలకు తెలుగు భాష, సంస్కృతి పట్ల కొంత అవగాహన పెరుగుతుందని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరం మన బొ. ప .తె .సం సాంస్కృతిక బృందంలో సభ్యుడిగా చేరాను.

## కార్తికేయన్ ఆర్ముగం



**ఊరు:** క్విన్సీ, మసాచుసెట్స్

**అభిరుచులు:** ఫుట్ బాల్, లెక్కలు, ట్యూటరింగ్, సంగీతం ఇంకా పియానో.

**బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘంతో నా అనుబంధం:**

నాలుగు సంవత్సరాలు గా నేను బొ. ప .తె .సం కార్యక్రమాలకు నేపధ్య సహాయం చేస్తున్నాను. మన సంస్థ నిర్వహించే కార్యాక్రమాలను చూడటం వలన అందరికీ తెలుగు భాష, సంస్కృతి పట్ల అవగాహన పెరుగుతుందని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరం మన బొ. ప .తె .సం సాంస్కృతిక బృందంలో సభ్యుడిగా చేరాను.

TAGB సభ్యులు తమ సొంత కథలు, వ్యాసాలు, కవితలు, ఛలోక్తులు, సాధించిన విజయాలు మరియు పాల్గొన్న సేవా కార్యక్రమాల విశేషాలు, మీ పేరు మరియు TAGB ID తో క్రింది email కు పంపండి. ప్రచురణ తుది నిర్ణయం TAGB కమిటీ వారిదే.

epatrika@tagb.org

## మీ స్పందన

Please send us your feedback to epatrika@tagb.org

## PROMOTIONS / SPONSORS


.

OUR PROUD SPONSORS

Quality Matrix Inc

MyTaxLinx
Your Guide to Growth & Financial Security
Manohar Sriramaneni
Certified Public Accountant

CITIAIR
Cheap Air Tickets to India
We Just Don't Match It WE BEAT IT!
Call us to Get the Lowest Airfare
888-248-4697

MINERVA INDIAN CUISINE
Jewel of Indian Cuisine in Boston Area

SILTEK
people • technology • innovation

Woburn Racquet Club

Sri Vasavi Thanga Maaligai Jewels


Telugu Association of Greater Boston, PO Box 492, Westborough, MA 01581

SafeUnsubscribe™ {recipient's email}

Forward email | Update Profile | About our service provider

Sent by president@tagb.org in collaboration with

Constant Contact

Try it free today